# 22

# దానియేలు:
# పరదేశంలో పరవాసి

**చదువవలసిన అధ్యాయాలు:** 1–12.

**శీర్షిక**

దానియేలు గ్రంథం రచయిత పేరున పిలువబడింది (8:1). "దానియేలు" అంటే "దేవుడు నా తీర్పరి" (న్యాయాధిపతి).

**పూర్వ చరిత్ర**

క్రీ.పూ. 605లో దానియేలును, తక్కిన రాజ వంశీయులును మొదటిసారిగా బబులోనుకు చెరగొనిపోబడ్డారు. దానియేలు ఈ సమయానికి నవ యువకుడై, 16–20 ఏండ్ల ప్రాయంలో ఉండవచ్చు. దేవునికి తాను సమర్పించుకున్న తీరునుబట్టి, దానియేలు నెబుకద్నెజరు సామ్రాజ్యంలో ఉన్నత స్థాయికి ఎదిగాడు. చెర కాలంలో దానియేలు రాజ నగరులో పరిచర్య చేయగా, యెహెజ్కేలు చెరవాసులకు బోధించే పని చేశాడు (యెహెజ్కేలు పూర్వ చరిత్ర నోట్సు చూడు).

దానియేలు గ్రంథంలో నెబుకద్నెజరు, బెల్షస్సరుల మధ్య, బెల్షస్సరు తండ్రియైన నెబోనిడస్‌తో పాటు నలుగురు ఏలికలున్నట్టు తెలుస్తుంది. తన తండ్రిలేని సమయంలో బబులోను కూలిపోయినప్పుడు బెల్షస్సరు సింహాసనం మీద ఉన్నాడు. బెల్షస్సరు రాజ్యములో రెండవ ఏలికయైయున్నందున, దానియేలుకు తాను యివ్వజూపిన మహా గౌరవం ఎంతో ఉన్నతమయ్యింది. దానియేలు ప్రభుత్వము చేయుటలో ... "మూడవ అధికారి" (5:16, 29). చెర 70 సంవత్సరాలు కొనసాగినందున (9:2), మాదీయ పారసీకులు అధికారానికి వచ్చే సమయానికి దానియేలు 80ల చివరిలోగాని 90ల ఆరంభంలో గాని ఉండియుండవచ్చు.

గ్రంథం రెండు తేటైన భాగాలుగా విభజింపబడ్డాయి. మొదటి సగము చరిత్రకు సంబంధించింది; చివరి సగం ప్రవచనానికి సంబంధించింది. మొదటి భాగంలో దానియేలు ప్రథమ పురుషలో ఉపయోగిస్తాడు, రెండవ భాగంలో ఉత్తమ పురుషలో ఉంటాడు. ప్రతి భాగమును కాలక్రమ పద్ధతిలో అమర్చబడింది; పలు సంవత్సరాలు ఒకదానితో ఒకటి కలిసాయి.

ప్రవచన భాగం సుప్రసిద్ధమైన అపొకలిప్టిక్ భాషను ఉపయోగిస్తుంది. దేవుని ప్రజలు అణచబడిన లేక బాధింపబడిన దినాల్లో అపొకలిప్టిక్ సాహిత్యం లేచింది. దాని సందేశం

సింబాలిక్ భాషలో వ్రాయబడింది, నమ్మకంగా మిగిలిన జనులను ఆదరించడానికే. సింబల్స్ అన్నీ నీకు అర్థం కాకపోతే, కలతచెందనక్కరలేదు. దానియేలు కూడ సమస్తాన్ని అర్థం చేసికోలేకపోయాడు (8:27)! (అపొకలిప్టిక్ సాహిత్యం కొరకు ప్రకటన నోట్సు చూడు.)

**అవుట్‌లైన్**

I. చారిత్రక భాగం (1–6).
  A. నెబుకద్నెజరు ఏలుబడి (1–4).
    1. దానియేలు, అతని స్నేహితులు (1).
    2. నాల్గు లోహాలతో ప్రతిమ చేయబడింది (2).
      ఎ. శిరస్సు బంగారము – బబులోను సామ్రాజ్యము, తొలి సామ్రాజ్యం.
      బి. రొమ్మును భుజములును వెండివి – మాదీయ పారసీక సామ్రాజ్యం, రెండవది.
      సి. ఉదరమును, తొడలును ఇత్తడివి – గ్రీకు సామ్రాజ్యం, మూడవది.
      డి. దాని మోకాళ్లు యినుపవి – పాదములు ఇనుము మట్టి … రోమా సామ్రాజ్యము – నాల్గు.
    3. మండుచున్న అగ్ని గుండము (3).
    4. నెబుకద్నెజరు యొక్క ప్రకటన (4).
  B. బెల్షస్సరు ఏలుబడి అంతము; గోడమీద చేవ్రాత (5).

II. ప్రవచనపు భాగము (7–12).
  A. బెల్షస్సరు ఏలుబడి (7, 8).
    1. నాలుగు మృగముల దర్శనం (7); నాల్గు సామ్రాజ్యములవంటివే – అధ్యాయం 2లో.
    2. పొట్టేలు, మేకపోతుల దర్శనం (8); రెండవ, మూడవ సామ్రాజ్యాల వివరణ.
  B. దర్యావేషు ఏలుబడి (9).
    1. ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చేదానిపై దానియేలు పని చేస్తున్నాడు (9:1–19).
    2. భవిషత్ దర్శనము (9:20–27). “70 వారాలు” మెస్సీయా టైమ్ టేబుల్.
  C. కోరెషు ఏలుబడి; రెండవ, మూడవ సామ్రాజ్యాలను గూర్చి ఎక్కువ ప్రవచనాలు (10–12).

**దానియేలునుండి పాఠాలు**

హనన్యా, మిషాయేలు, అజర్యా అని నీవు అంటే వెర్రి చూపులను నీవు ఎదుర్కోవలసి వస్తుంది. కాని మనలో ఎక్కువ మంది షద్రకు, మేషకు, అబెద్నెగో అంటే గుర్తుపట్టగలుగు తారు. కొన్ని కారణాలను బట్టి దానియేలు ముగ్గురు స్నేహితులను వారి బబులోనీయ పేరును బట్టియే గుర్తిస్తాం – వారి హెబ్రీ పేర్లను బట్టి కాదు. వారిని మనం ఏమని పిలిచినా, దానియేలుతోపాటు ఆ ముగ్గురు హెబ్రీ యువకులు, తరము వెంట తరాన్ని నమ్మకత్వానికిని, శత్రువుని ఎదిరించడంలో, శీలం యొక్క బలాన్ని తరతరములలో వారు ప్రోత్సహించుతునే ఉన్నారు. వారివలెనే మనమును వింతైన దేశంలో పరవాసులుగా ఉన్నాం (హెబ్రీయులకు 11:13; 1 పేతురు 2:11, 12); వారివలె మనమును దేవుని సహాయముతో జయశీలులమై యుండవచ్చు!

మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుతున్నాడు అనే చర్చనీయాంశం మొత్తం దానియేలు గ్రంథంలో గుండా వెళ్లుతుంది (4:17). ప్రవచనాల్లో ఎక్కువ భాగం దీనితో సంబంధం కలిగియున్నాయి. బబులోను సామ్రాజ్యంనుండి రోమా సామ్రాజ్యం వరకు దానియేలు చరిత్రను అవుట్‌లైన్ చేశాడు – యెరూషలేము నాశనంవరకు దాన్ని తెచ్చాడు (దానియేలు 9:27; 12:11; మత్తయి 24:15నుండి.). లోకంలో విషయాలు చెడ్డగా కన్పించినప్పుడు, దేవుడు ఏలుతున్నాడనియు, చివరకు ఆయన ఏర్పాట్లను జరిగించుకొంటున్నాడనియు గ్రహించడం ప్రాముఖ్యం.

దానియేలు యొక్క ప్రవచనాలలో కొన్ని మెస్సీయాకును, ఆయన రాజ్యానికిని నేరైన సంబంధం కలిగియున్నాయి. “నాల్గవ సామ్రాజ్యమైన” రోమా సామ్రాజ్య కాలంలో రాజ్యము లేక సంఘము స్థాపింపబడుతుందని దానియేలు 2:44 ప్రవచిస్తుంది. దానియేలు 7:13, 14 ప్రభువైన యేసు పరలోకానికి ఆరోహణమయ్యే విషయాన్ని, అటు తరువాత పది దినాలకు వచ్చే యూదుల పెంతెకొస్తు పండుగ దినాన రాజ్య స్థాపనను ఎదురు చూస్తుంది (మార్కు 9:1; లూకా 24:46–53; అపొస్తలుల కార్యములు 1:6–12; 2:1–4, 33, 36, 47).

## దానియేలు సింహపు బోనులో (దానియేలు 6:1-28)

నెబుకద్నెజరు కాలంనుండి (4:37) బబులోను సామ్రాజ్యం అంతమయ్యేవరకు (5; 6:30ని కూడా గమనించు) దానియేలు “అంతస్తులో ఉంచబడ్డాడు.” పారసీక దేశపు రాజైన కోరెషుచే మాదీయుడగు దర్యావేషు బబులోనుపై నియమించినప్పుడు (9:1). దానియేలు 80–90 ఏండ్లవాడైయుంటాడు. కాని అతడు యింకను సామర్థ్యం కలిగి, విశ్వాసంతో నింపబడి, దేవుని ఉపయోగానికి సంసిద్ధుడైయుండాడు!

I. దానియేలు శత్రువులు అతని లయపరచ ప్రయత్నించారు (6:1–17).
   A. వల పన్న చూచారు (1–5 వచనాలు).
      1. దానియేలు విజయం అతని జతపనివారిలో అసూయను

పుట్టించింది.

2. బహిరంగంలోను, ఒంటరితనంలోను ఏదైన తప్పు కనిపెట్టాలను వారు ప్రయత్నించారు, వారు ఏ లోపాన్నీ కనుగొనలేకపోయారు.
   - ఎ. "దానియేలు నమ్మకస్థుడై యే నేరమైనను, ఏ తప్పయినను చేయువాడు కాడు గనుక దానియేలులో తప్పయినను లోపమైనను కనుగొనలేక పోయిరి" (NASB).
   - బి. మనపై లోపమైన సమాచారంకొరకు ఒకడు త్రవ్వ ప్రయత్నించితే ఏమౌతుంది? (సామెతలు 20:6).

B. వలవేయబడింది (6–9 వచనాలు).

1. దానియేలు శత్రువులు రాజు యెదుట సమస్త పరికరాలు ఉపయోగించారు: ఉబ్బించడం, అబద్ధాలు పలకడం, ఒత్తిడి పెట్టడం జరిగించారు.
2. రెండు బలహీనతలను కనుపరచుతు దర్యావేషు అంగీకరిస్తాడు: గర్వం; తొందరపాటు.

C. వల బిగిసింది (10–17 వచనాలు).

1. దానియేలుకు పర్యవసానం తెలుసు, అయినా రైటైనదాన్ని అతడు జరిగిస్తాడు (6:10), దేవుని చిత్తానికి వ్యతిరేకమైన చట్టాన్ని అతడు ఉల్లంఘించుతాడు (అపొస్తలుల కార్యములు 5:29 చూడు).
   - ఎ. తాను చేసేదాన్ని దాచ ప్రయత్నించలేదు. యెరూషలేమువైపు కిటికీ తెరిచి అతడు ప్రార్థించాడు (1 రాజులు 8:33, 35, 48; 2 దినవృత్తాంతములు 6:18–40; 7:11–16) దినమునకు ముమ్మారు (కీర్తన 55:17). మాదిరి ప్రార్థనను చదువు (9).
   - బి. ఇది దానియేలు జీవన విధానం.
     - (1) అది వేషధారణ కాదు.
     - (2) అత్యవసరతకొరకు ప్రార్థనను సాధనంగా అతడు ఉపయోగించుకొనలేదు.
2. దానియేలు శత్రువులు కనిపెట్టుతున్నారు. వారు రాజునొద్దకు వేగిరముగా వెళ్లారు. (మార్పు చేయబడని మాదీయ పారసీక చట్టాన్ని గమనించు; ఎస్తేరు 1:19; 8:8 చూడు.) దర్యావేషు శాసనాన్ని మార్చ చూచాడు. దానియేలు శత్రువులు దాన్ని జరుగనియ్యలేదు. దానియేలు సింహముల గుహలో పడవేయబడ్డాడు.
3. రైటైనదాన్ని జరిగించడంలో శ్రమనొందినవారిలో దానియేలు మొదటివాడు కాడు కడపటివాడును కాడు (1 పేతురు 2:20

చూడు).

II. దేవుడు దానియేలును తప్పించాడు (6:18-28).

1. రాజు సుఖంలేని రాత్రి గడిపాడు. దానియేలు మరు దినానికి క్షేమంగానే ఉన్నాడు.
   ఎ. "అతనికి ఏ హానియు కలుగలేదు," "ఒక గీతయైన పడలేదు" (దేవదూతల పరిచర్యను గమనించు; హెబ్రీయులకు 1:14 చూడు).
   బి. ఎందుకు? *"అతడు దేవునియందు భక్తిగలవాడైనందున అతనికి ఏ హానియు కలుగలేదు"* (23 వ.).
2. వల దానియేలును చిక్కించుకొనలేదు; అది దానియేలు శత్రువులను వారి కుటుంబాలను పట్టుకుంది! (ఇది తూర్పు దేశాల న్యాయానికి ఉదాహరణ; సింహాలు సాధువులు కాలేదు అవి ఆకలిగా ఉన్నాయి.)
3. యెహోవాను గూర్చి దర్యావేషు శాసనం చేశాడు (25-27 వచనాలు); దానియేలు పరిచర్య కొనసాగింది (28 వ.).

B. మనం నిజంగా నమ్మితే భౌతికమైన హాని కలుగకుండ దేవుడు కాపాడతాడని ఈ కథలోని పాయింటా?

1. లేదు. సింహాలకు ఎరగా వేయబడిన ఆది క్రైస్తవుల సంగతి ఏమి? మొదటి హతసాక్షియైన స్తెఫను సంగతి ఏమి?
2. ఏదియెలాగున్నా, *దేవుడు* మనలను కాపాడతాడని ఈ కథ చెప్తుద్ది - మనకు మేలైన మార్గమున తన ఉద్దేశాలకు అనుకూలంగా మనం మన విశ్వాసము నిమిత్తం చంపబడినా, మనం మరల లేపబడతాం - దానివలన "ఏ హానియు *చెందలేదని"* చెప్పబడుతుంది*!*

ముగింపు

దానియేలులా సాహసిస్తావా! రైటైన దానికొరకు ఒంటరి పోరాటం సాగిస్తావా!